# సేంద్రియ వ్యవసాయం

# సేంద్రియ సహజ వ్యవసాయం

131 పాత క్లస్టర్స్ మరియు 100 కొత్త క్లస్టర్లలో సహజ వ్యవసాయం ప్రోత్సహించడం ద్వారా ఆచరణీయ మరియు సుస్థిరమైన జీవనాదారం సృషించడం.

## లక్ష్యాలు:

1. రాష్ట్రంలోని 1500 గ్రామాల్లోని, 5,00,000 చిన్న, సన్నకారు రైతులు మరియు భూమిలేని పేద రైతుల జీవనోపాధిని మెరుగుపరుచుట.
2. రాష్ట్రంలోని అందరి రైతులు, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం నుండి లాభదాయకమైన జీవనోపాధి (వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు) ఉండాలి. వ్యవసాయం దుర్భరంగా ఉండకూడదు. ఈ లక్ష్యం దశల్లో సాధించబడును.
3. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంక్షోభాన్ని నివారించేందుకు ఒక సమగ్ర వ్యూహం అభివృద్ధి చేసింది. మొదటి దశలో 13 జిల్లాల్లో, 1500 గ్రామాల్లోని,5,00,000 రైతులు సహజ/ప్రకృతి వ్యవసాయం పాంటించేలా చేయడం. ఇప్పటికే 13 జిల్లాల్లోని, 131 క్లస్టర్లలో,704 గ్రామాల్లో సహజ / ప్రకృతి వ్యవసాయం ప్రారంభించబడింది. పర్యవేక్షక దశ, ఈ క్లస్లర్లలో 5 సంవత్సరాలు అమలవుతుంది.
4. ఈ ప్రాజెక్ట్ భారతదేశం ప్రభుత్వం మద్దతు ఇస్తున్న రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవివై) పథకం నిధులుతో అమలు అవుతోంది.

## వ్యూహం యొక్క కీలక అంశాలు :



1. వాతావరణ అనుకూల " పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం" విధానం ముఖ్యమైన వ్యూహం.
2. అనుభవజ్ఞులైన రైతుల ద్వారా ఇతర రైతులకు జ్ఞాన వ్యాప్తి
3. వీడియోల విస్తృత వాడకం ద్వారా మరియు ఐసిటి ద్వారా జ్ఞాన వ్యాప్తి, రైతు పద్ధతులను పర్యవేక్షించడం.
4. బలమైన రైతు సంస్థలు నిర్మించడం: రైతు సంఘాలు, గ్రామ సమాఖ్యలు మరియు రైతు ఉత్పాదక సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులను సంఘటితం చేయడం, జ్ఞాన వ్యాప్తి, క్రెడిట్ మరియు రిస్క్ మేనేజ్‌మెంట్ మరియు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం.

## నిర్వహణ :

1. నాన్-పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అవలంభిస్తున్న ఉత్తమ రైతులను ఎంపిన చేసి శిక్షణ ఇవ్వడం.

2. క్లస్టర్‌లో సహజ వ్యవసాయ సాధన చేసే రైతులచే ఇతర రైతులకు అవగాహన కల్పించడం. 150 రైతులకు ఒక రైతు ఫెసిలిటేటర్ మరియు క్లస్టర్‌కు 10 మందిని నియమించడం.

3. ప్రతి క్లస్టర్‌లో 1యం.పి.ఇ.ఓ, 1క్లస్టర్ కార్యకర్త (సిఏ), 2 కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (సిఆర్‌పి) మరియు 30 మాస్టర్ రైతులు, సహజ వ్యవసాయ ప్రోత్సహించడానికి ఒక జట్టుగా పని చేస్తారు.

4. ప్రతి రౌండ్లో రైతు నిపుణులు 21 రోజులు పని చేసి, రైతులకు అవసరమైన ఘన / ద్రవ జీవామృతం తయారీ, కషాయాలు తయారీ, నాడెప్, శ్రీసాగు, ఆర్‌ఎఫ్‌యస్ఎ పద్ధతులు మొదలైన వాటి గురించి శిక్షణ ఇస్తారు.

5. డిజిటల్ గ్రీన్ ఫౌండేషన్ సహాయంతో కషాయాల తయారీ, భూసార నిర్వహణ, రైతుల విజయ గాదలు మొదలైన వీడియోలు చిత్రీకరించి, పీకో ప్రాజెక్టర్ల సాయంతో గ్రామాల్లో ప్రదర్శించడం.

6. ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐఖ్య సంఘం (హావీూూxూ) హతీఋఝ్రీ (ఎడవీ) ద్వారా, 131 సేంద్రియ క్లస్టర్స్ లో రైతుమిత్ర గ్రూపులు, గ్రామ సమాఖ్యలు ఏర్పాటు చేసి రైతుల సామర్ధ్యం పెంచి, రైతుల జీవితంలో స్థిరమైన మెరుగుదల సాధించడం.

7. డి.పి.యం.యు (జిల్లా ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్) & యస్.పి.యం.యు ( స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్) ద్వారా కార్యక్రమ పర్యవేక్షణ.

## ఆర్థిక వ్యయము (2017-18)

1. కొనసాగుతున్న సేంద్రియ వ్యవసాయ 131 క్లస్టర్ల ప్రాజెక్ట్‌కు 119.24 కోట్ల రూపాయలను ఆర్.కే.వి.వై నందు కేటాయించి అమలుచేయడానికి ప్రతిపాదించబడింది.

2. 2017-18 సంవత్సరములో ఆర్.కే.వి.వై నందు 100 కొత్త క్లస్టర్లలో 54.92 కోట్ల రూపాయాలతో జడ్‌బిఎన్‌ఎఫ్ అమలు చేయబడును.

3. పైన తెలిపిన వాటికి అదనంగా, RKVY క్రింద రూ. 39.32 కోట్ల ఆర్థిక వ్యయముతో జడ్‌బిఎన్‌ఎఫ్/ సేంద్రియ వ్యవసాయం కొత్త క్లస్టర్లలో అమలు చేయబడును.

## కార్యకలాపాల సారాంశం:

1. **సామర్థ్యం పెంపుదల:** రిసోర్స్ పర్సన్స్ మరియు రైతు నిపుణుల సామర్థ్యం పెంచుట కార్యక్రమం అభివృద్ధి కోసం సోషల్ క్యాపిటల్ నిర్మించడం. ప్రతి క్లస్టర్ నుండి 200 ఉత్తమ అభ్యాసకులు మరియు మాస్టర్ ట్రైనర్స్, మరియు 5 సంవత్సరాలలో దాదాపు 60,000 మాస్టర్ ట్రైనర్స్ ఏర్పాటు జరుగును. ఈ మానవ వనరులు కార్యక్రమ పెరుగుదలకు కీలక పాత్ర వహిస్తాయి.

2. **ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్:** 2,00,000 రైతులతో 20,000 పురుష సంఘాలు ఏర్పాటు చేయబడును. ప్రతి గ్రామంలో, 10-30 సంఘాలతో గ్రామ సమాఖ్య ఏర్పాటు చేయబడును. ఈ గ్రామ సమాఖ్యల నుండి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు అవుతుంది.

3. రైతు శిక్షణ / క్లస్టర్ స్థాయిలో ప్రదర్శన క్షేత్రాలు: ఉత్తమ సాధకుడైన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ఒక నెలలో 23 రోజుల గ్రామం / క్లస్టర్‌లోనే నివాసం ఉంటాడు. వీడియోల ప్రదర్శన, ఫార్మర్ ఫీల్డ్ స్కూల్స్, రైతు పుస్తకాలు, పంట వారీగా అనుసరణీయ అంశములు మరియు పంట కార్డులు, కార్యక్రమ నిర్వహణలో అంతర్గత భాగం.

4. **సేంద్రీయ ధృవీకరణ:** ప్రతి క్లస్టర్‌లో గరిష్టంగా 500 మంది రైతులతో, 3 సమూహాలు ఏర్పాటు చేయబడును. రైతుల ఉత్పత్తులకు మంచి మార్కెట్ ధర కొరకు, ఈ సమూహాలకు, బాహ్య ధృవీకరణ ఏజెన్సీ ద్వారా 3rd పార్టీ గ్రోయర్ గ్రూప్ సర్టిఫికేషన్ ఏర్పాటు చేయబడుతుంది.

5. **జడ్‌బిఎన్‌ఎఫ్ ఇన్పుట్ దుకాణాలు:** రైతులకు అవసరమైన ఘన / ద్రవ జీవామృతం, పంచగవ్య, అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం, స్ప్రేయర్లు, సరిహద్దు మరియు ఉచ్చు పంటల విత్తనాలు, పసుపు తెలుపు పళ్ళాలు, స్థానిక కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంచుటకు ప్రతి గ్రామంలో ఒక జడ్‌బిఎన్‌ఎఫ్ ఇన్పుట్ దుకాణం ఏర్పాటు చేయుట.

6. **పశువుల పాక లైనింగ్ మరియు మూత్రం సేకరించు ట్యాంకులు:** పశువుల పాక లైనింగ్ మరియు మూత్రం సేకరణ కోసం ఇప్పటికే ఆవులు ఉన్న మరియు జడ్‌బిఎన్‌ఎఫ్ సాధన చేసే రైతులకు మద్ధతు ఇవ్వడం.

7. **కస్టమ్ హైరింగ్ సెంటర్ (సిహెచ్‌సి):** సిహెచ్‌సి ఏర్పాటుకు ఎన్‌పియం షాపు యజమానికి / వ్యక్తిగత లబ్ధిదారునికి 50% సబ్సిడి ఇవ్వబడును.

8. **నిరుపేదల పంటల నమూనా:** రైతు కూలీలను రైతులుగా మార్చుటకు నిరుపేదల పంటల నమూనాను ప్రోత్సహించడం ఈ నిరుపేదల పంటల నమూనా ద్వారా ప్రతి నెల రూ. 10,000/- ఆదాయం వస్తుంది.

9. **శ్రీసుభాష్ పాలేకర్ శిక్షణా కార్యక్రమం:** రైతుల సాధికారతకు నిబద్ధత కలిగిన శ్రీ.సుభాష్ పాలేకర్ చే జడ్‌బిఎన్‌ఎఫ్ ప్రాంతీయ స్థాయి శిక్షణా కార్యక్రమములు నిర్వహించి, 5000 రైతులను కమ్యూనిటి రిసోర్స్ పర్సన్స్‌గా తయారు చేయచబడును.

10. **జీవనోపాదుల పెంపుదలకు ఆర్థిక సహయం:**కరువు రక్షిత (డ్రవుట్ ప్రూఫింగ్) భూమి అభివృద్ధి, దేశీ ఆవులు కొనుగోలు, నీటిపారుదల, యాంత్రీకరణ, పంటకోత అనంతర పద్ధతులకు రైతుల నుంచి 50% సహకారంతో, 3 సంవత్సరాల కాలంలో రూ. 5000/- పరిమితోలోబడి జీవనోపాదుల పెంపుదలకు నిధులు ఇవ్వబడును.

11. **సమాచార మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ:** (ఐసిటి):రైతు డేటాబేస్ కోసం, ఇ-ట్రికింగ్ ద్వారా జడ్‌బిఎన్‌ఎఫ్ పద్ధతుల పురోగతి కనిపెట్టగలిగే శక్తి, ధృవీకరణ, కార్యనిర్వాహకుల యొక్క పనితనపు పర్యవేక్షణ, ఇ-మార్కెటింగ్, జియో- మ్యాపింగ్ కొరకు ఒక సమగ్ర ఐసిటి అభివృద్ధి చేయబడును.

12. **ఫెసిలిటేషన్ మద్ధతు:** ప్రణాళిక ప్రక్రియ, కార్యాచరన ప్రణాళిక తయారీ మరియు పర్యవేక్షణ, వివిధ శాఖలు మరియు పథకాల కలయిక సామర్థ్యం పెంపుదల మరియు డాక్యుమెంటేషన్‌లో ఎన్‌జిఓ లను భాగాస్వాములను చేయుటకు ప్రతిపాదించడమైనది.

**ఆశించిన ఫలితాలు :**



- ★ ప్రకృతితో అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించడం.
- ★ సాగు ఖర్చులు తగ్గించడం.
- ★ నష్టాలను తగ్గించడం.
- ★ స్వల్పకాలికంగా మరియు దీర్ఘకాలంలో దిగుబడి పెంచడం.
- ★ రైతులకు అధిక ధర కల్పించుట. భూసార మరియు సూక్ష్మజీవుల నిరంతర అభివృద్ధి.
- ★ జీవవైవిధ్యం ప్రోత్సహించడం.
- ★ వాతావరణ మార్పులను తట్టుకొను సామర్థ్యాన్ని మెరుగుపరచడం.
- ★ వినియోగదారులందరికీ, ఆరోగ్యకరమైన రసాయనరహిత ఆహారం అందించుట.
- ★ గ్రామాల్లో ఉపాధి అవకాశం.
- ★ రసాయనరహిత ఉత్పత్తులకు ప్రీమియం ధర, మెరుగైన భూమి ఆరోగ్య, వాతావరణ మార్పులను తట్టుకొను
- ★ శక్తి, వినియోగదారుని ఆరోగ్యం, వంటి అదనపు ప్రయోజనాలు కలుగును.

❖ ❖ ❖